మీ కలలు చివరి ఏడు రాత్రులపై ఏకాభిప్రాయానికి వచ్చాయి. కాబట్టి, ఎవరైనా ఖదర్ రాత్రిని అన్వేషిస్తూ ఉంటే, వారు దానిని చివరి ఏడు రాత్రుల్లో అన్వేషించాలి

ఇబ్నె ఉమర్ రదియల్లాహు అన్హుమా ఉల్లేఖన: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం
సహాబాలలో కొంతమంది పురుషులకు, లైలతుల్ ఖదర్ (ఖదర్ రాత్రి) చివరి ఏడు రాత్రుల్లోనే ఉన్నట్లుగా వారి కలల్లో కనబడింది. దీనిపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం
ఇలా పలికినారు: "మీ కలలు చివరి ఏడు రాత్రులపై ఏకాభిప్రాయానికి వచ్చాయి. కాబట్టి, ఎవరైనా ఖదర్ రాత్రిని అన్వేషిస్తూ ఉంటే, వారు దానిని చివరి ఏడు రాత్రుల్లో అన్వేషించాలి."
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహాబాలలో కొంతమంది పురుషులకు, లైలతుల్ ఖదర్ రమదాన్ నెల చివరి ఏడు రాత్రుల్లో ఉందని కలలో చూపించబడింది. దీనిపై ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "మీ కలలు చివరి ఏడు రాత్రులపై ఏకాభిప్రాయానికి వచ్చాయి. కాబట్టి, ఎవరైనా ఖదర్ రాత్రిని వెతకాలని ఆశిస్తు ఉంటే, వారు దానిని చివరి ఏడు రాత్రుల్లో శ్రద్ధగా వెతకాలి." ఇంకా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రోత్సహించారు: ఖదర్ రాత్రి రమదాన్ చివరి పది రాత్రుల్లో, ప్రత్యేకంగా చివరి ఏడు రాత్రుల్లో ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. రమదాన్ నెల 30 రోజులు అయితే, చివరి ఏడు రాత్రులు 24వ రాత్రి నుంచి మొదలు అవుతాయి. ఒకవేళ రమదాన్ నెల 29 రోజులు అయితే, 23వ రాత్రి నుంచి మొదలవుతాయి. ఈ రాత్రుల్లో మంచి పనులు, అల్లాహ్ యొక్క దిక్ర్, దుఆలు మరింత ఎక్కువగా చేయాలని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రోత్సహించారు

http://sunnah.global/hadeeth/te/show/4545